: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

విశ్వవిద్యాలయ స్థాయి తొలి తెలుగు వార పత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వుల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 2 | సంచిక : 38 | 27-06-2022 | పుటలు : 4

# నన్నయకు పూర్తిస్థాయి ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్



**23.06.22 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి పూర్తిస్థాయి ఐ.ఎస్.ఓ (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టేండడేషన్) 9001-2015 సర్టిఫికేషన్ లభించిందని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. గురువారం యూనివర్సిటీ ఈసీ హాల్ లో ఐ.ఎస్.ఓ సర్టిఫికెట్స్ ను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ జగన్నాథరావు మాట్లాడుతూ కోవిడ్ సంక్షోభ సమయంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సాధించిన గొప్ప విజయం ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ అని అన్నారు. కోవిడ్ సమయంలో ఐ.ఎస్.ఓ సర్టిఫికెట్ కు కావల్సినవన్ని సిద్ధపరిచామని, తద్వారా ఐ.ఎస్.ఓ ప్రొవిజినల్ సర్టిఫికెట్ వచ్చిందని, అనంతరం ఐ.ఎస్.ఓ టీమ్ విశ్వవిద్యాలయాన్ని పరిశీలించి పూర్తి స్థాయి ఐ.ఎస్.ఓ సర్టిఫికెట్టును అందించారన్నారు. ఇదే స్ఫూర్తితో నాక్ గుర్తింపులో మంచి గ్రేడ్ ను సాధించాలని తెలిపారు. విశ్వవిద్యాలయం యొక్క నాణ్యత ప్రమాణాలకు ప్రతీకగా ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ ఉంటుందని చెప్పారు. విశ్వవిద్యాలయ నాణ్యతతో పాటు ఉద్యోగ నాణ్యత, వ్యక్తిగత విలువలు పాటిస్తూ మరింత అభివృద్ధి సాధించాలని తెలిపారు. నిర్దేశించిన సమయానికి ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ సాధించిన విశ్వవిద్యాలయ ఐ.ఎస్.ఓ కో.ఆర్డినేటర్ డా.వి.పెర్సిస్ కోర్ కమిటీ సభ్యులు డా.కె.దీప్తి, డా.సి.హెచ్.ఎన్.కె.భవాని, ఎం.బాలకృష్ణ,గౌతమ్ నాయుడు లను వీసీ అభినందించారు. ఐ.ఎస్.ఓ కోర్ కమిటీ కోఆర్టినేటర్ డా.వి.పెర్సిస్ మాట్లాడుతూ వీసీ ఆచార్య జగన్నాథరావు ప్రోత్సాహంతో విశ్వవిద్యాలయానికి ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ సాధించామని అన్నారు. వీసీ ప్రోత్సాహంతో తక్కువ సమయంలో విశ్వవిద్యాలయానికి ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్, ఎ.ఐ.సి.టి.ఇ. వంటి గుర్తింపులు వచ్చాయని కృతజ్ఞతలు తెలియజేసారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి సహకరిస్తున్న వీసీ జగన్నాథరావును సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు ఆచార్య వై.శ్రీనివాసరావు,ఆచార్య కె.రమణేశ్వరి,ఆచార్య జ్యోతిర్మయి, డా.కె.వి.స్వామి, డా.ఎ.మట్టారెడ్డి, డా.కె.నూకరత్నం, డా.పి.వెంకటేశ్వరరావు, డా.బి.కెజియారాణి, డా.సజనారాజ్, డా.కళ్యాణి, డా.పి.ఉమామహేశ్వరి, డా.శ్రీనివాస్, ఎస్.లింగారెడ్డి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# యోగాతో ఎన్నో ఉపయోగాలు

## రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్

**21.06.22 (మీడియాసెల్)** నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరు యోగా చేయాలని, యోగాతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ హాజరై యోగాభ్యాస ప్రాముఖ్యతను తెలియజేశారు. నేటి ఆధునిక కాలంలో ఒత్తిళ్లను దూరం చేసుకొని ప్రశాంతమైన జీవనవిధానాన్ని కొనసాగించడానికి యోగా చక్కని మార్గమని




యోగాసనాలు వేస్తున్న నన్నయ సిబ్బంది



యోగాసనాలు వేస్తున్న నన్నయ సిబ్బంది

అన్నారు. ఈ ఏడాది "మానవత్వం కోసం యోగా" అనే నినాదంతో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. తొలి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 జూన్ 21 నిర్వహిస్తున్నామని తెలిపారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రోత్సాహంతో కోవిడ్ సంక్షోభంలో కూడా ఆన్లైన్ విధానంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించామన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఒత్తిడి తట్టుకునే విధంగా యోగా ఎంతో మేలు చేస్తుందన్నారు. తర్వాత ఎం.పి.ఈడీ విద్యార్థులు యోగాసనాలు, ప్రాణాయామం, పిరమిడ్, రాజయోగ వంటి యోగాభ్యాస ప్రక్రియలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. కె. సుబ్బారావు,డీన్స్ ఆచార్య పి.సురేష్ వర్మ, ఆచార్య వై. శ్రీనివాసరావు, డా.ఎ.మట్టారెడ్డి, డా.కె.నూకరత్నం, డా.పి.విజయనిర్మల, డా.డి.కళ్యాణి, ఎస్.లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంచిమాట



మనిషి పరిపూర్ణ విజయం, ఆనందం వెనుకవున్న గొప్ప రహస్యం: పూర్తి నిస్వార్థత, ప్రతిఫలాన్ని ఆశించక పోవటమే.

*The great secret of true success, of true happiness, then, is this: the man who asks for no return, the perfectly unselfish man, is the most successful.*

- స్వామి వివేకానంద

## సంపాదకీయం



# పిల్లలకే నాహృదయం అంకితం

ఇది రష్యాకు చెందిన సుహొమ్లేన్ స్కీ పుస్తకం. మొదట్లో మాస్కో రాదుగ ప్రచురణాలయం నుండి ఆర్వీఆర్ (రాళ్లబండి వెంకటేశ్వరావు)గారి అనువాదంతో వెలువడింది. ప్రస్తుతం ఈ పుస్తకాన్ని విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారు ప్రచురించారు. పుస్తక కేంద్రాల్లో దొరుకుతుంది కూడా. విద్యావిషయక భాషలో ఈ పుస్తకం తరగతి వెలుపలి బోధన కృషికి సంబంధించింది.

పెంపకాన్నీ, బోధననీ ఒకే విద్యా క్రమంలో మిళితం చేయాలని చాలా కాలంగా అభ్యుదయ అధ్యాపకులు కన్న కలలను తన కృషి ద్వారా సాకారం చేసిన వ్యక్తి సూహొమ్లేన్ స్కీ. తన జీవితమంతా విద్యా బోధనకే అంకితం చేశాడు. సమాజం కేంద్రంగానే పిల్లల్ని పెంచాలన్న మకరెంకో సమష్టి బోధన సిద్ధాంతాన్ని ఆచరణలో సాధించాడు.

ప్రతి విద్యార్థుల్లోనూ ప్రత్యేక వ్యక్తిని దర్శించడమనేది ఆయన బోధన పద్ధతిలోని నిగ్గు. విద్యార్థిలో నేర్చుకోవాలనే కోరికను జాగృతం చేయడం. స్వయం బోధనకి అభిరుచిని, క్రమశిక్షణని పెంపొందించడం అనేవి ఆయనకు ప్రధానమైనవి. తన సహాధ్యాపకులని, తల్లిదండ్రులని సంప్రదిస్తూ తన ఆలోచనలని గత కాలపు మహాదేశికుల ఆలోచనలతోనూ, జానపద యుక్తితోను సరిచూసుకుంటూ తన విద్యార్థులను అధ్యయనం చేశాడు. పాఠాలుగాని, శాస్త్రీయ ప్రాథమిక సూత్రాల అభ్యాసపు ఉపదేశ వివరణల క్రమంగాని రచయిత ఈ పుస్తకంలో వివరించలేదు. సున్నిత మానవ సంబంధాల భాషలో చెప్తే ఈ పుస్తకం ఉపాధ్యాయుని హృదయానికే అంకితం ఇవ్వబడింది.

విద్యార్థుల చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ఎలా గ్రహించాలో, వారి అభ్యసనానికి ఎలా సహాయ పడాలో, వారి శ్రమను ఎలా సులభతరం చేయాలో, వారి హృదయంలో ఉన్నత భావాల్ని అనుభూతుల్ని ఎలా జాగృతంచేసి పదిలం చేయాలో, మాతృదేశం పట్ల ప్రేమను కలిగి ఉండే వివేకాన్ని, ఆదర్శాలని ఎలా సంతరింప చేయాలో తెలియచెప్పే చాలా మంచి పుస్తకమిది.

విద్యకుగల మహత్తరశక్తిని విద్యార్థికి అందించాలనుకున్నప్పుడు అధ్యాపకుడు ఈ పుస్తకాన్ని తప్పకుండా చదివితీరాలి. 'బాగా చదువుతుంటే గాని బాగా బోధించలేం' అనే మాట ఈ పుస్తకం విషయంలో తప్పనిసరిగా వర్తింపవుతుంది.

## వివిధ శాస్త్రాల కలయికతోనే

# నూతన ఆవిష్కరణలు

## గీతం "స్తుతి"లో నన్నయ వీసీ జగన్నాథరావు




**20. 06. 22**
**(మీడియా సెల్)**

శాస్త్రవిజ్ఞానం కొత్త పుంతలు తొక్కాలంటే పరిశోధకులు ఏ ఒక్క శాస్త్రానికో పరిమితం కారాదని నూతన ఆవిష్కరణలకు భౌతిక , రసాయనిక , జీవ శాస్త్రాల మధ్య అంతర్ విభాగ పరిశోధనలు కీలకమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు . ఇంజనీరింగ్ , సైన్స్ పరిశోధనలను ప్రోత్సహించడానికి , అధ్యాపకులలో విద్యార్థులలో అవగాహన పెంచడానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం ( డిఎస్టి ) ఆంధ్రప్రదేశ్ లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహిస్తున్న "స్తుతి" కార్యక్రమాన్ని రాజమండ్రి ప్రభుత్వ పిజి కళాశాలలో సోమవారం ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అధ్యాపకులు నిరంతర అధ్యయనం ద్వారా నైపుణ్యాలను పెంచుకోవాలని అందుకు "స్తుతి" వంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు . గీతం "స్తుతి" ప్రాజెక్టు కో – ఆర్డినేటర్ డాక్టర్ బళ్ళ శ్రీనివాసప్రసాద్ మాట్లాడుతూ గీతం స్తుతి ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని వివిధ కళాశాలలో వారం రోజుల పాటు శిక్షణా కార్యక్రమాలను ఏడాది పొడవునా నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.కె. విశ్వేశ్వరరావు , శిక్షణ కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ బి . మల్లికార్జున పాల్గొని ప్రసంగించారు . శిక్షణలో భాగంగా ఎక్స్ప్లోరింగ్ దా రీసెర్చి ఇన్నోవేషన్స్ ఇన్ సైన్సెస్ విత్ హేండ్స్ ఆన్ ఎక్స్పీరిన్స్ అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాలలోని అధ్యాపకులకు శిక్షణ ఇవ్వనున్నారు.



# ఆంగ్ల గ్రంథాల బహూకరణ

భీమవరం విద్యా ప్రపంచంలో ఆంగ్ల సాహిత్యంలో గొప్ప అధ్యాపకులుగా, సాహితీవేత్తగా ప్రధానాచార్యగా సేవలందించిన మహామనీషి కెప్టెన్ కె. రామచంద్రయ్య గారు. వారి అతిపెద్ద గృహ గ్రంథాలయాన్ని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి గతంలో వారి కుటుంబ సభ్యులైన వారి కుమారులు శ్రీనివాసరావు, కుమార్తె శ్రీమతి పద్మజ అందించారు. విశ్వవిద్యాలయంలోని ఆంగ్ల విభాగంలో, కేంద్ర గ్రంథాలయంలోని నన్నయ భారతి విభాగంలో వారందించిన గ్రంధాలు విద్యార్థులకు పరిశోధకులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వారి కుటుంబ సభ్యులు దగ్గర ఉన్న మరి కొన్ని గ్రంథాలను నన్నయభారతి, నన్నయ అధ్యయన కేంద్రాలకు వారు పుస్తక ప్రదానం చేశారు.

ఏపీ సెట్, నెట్, జె.ఆర్.ఎఫ్ లాంటి పరీక్షలలో విద్యార్థులకు ఉపయోగపడే గ్రంథాలను రామచంద్రయ్య గారి కుటుంబ సభ్యులు అందించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు, రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్, లైబ్రరీ అఫైర్స్ కోఆర్డినేటర్ డా. కె. రమణేశ్వరి ధన్యవాదాలు తెలియజేశారు.



# నన్నయలో హామ్ రేడియోపై అవగాహన



రమేష్ బాబును సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న వీసీ

**24.06.22 (మీడియాసెల్)**
ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు హామ్ రేడియోపై అకాడమి ఆఫ్ హామ్ రేడియో చీఫ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎ.రమేష్ బాబు అవగాహన కల్పించారు. శుక్రవారం యూనివర్సిటీ సెమినార్ హాల్ లో ఏర్పాటు చేసిన హామ్ రేడియో అవగాహన కార్యక్రమంలో రమేష్ బాబు ప్రధానవక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామ్(HAM–హెూమ్ అమెచ్యూర్ మెకానిక్) రేడియో ఆవిర్భావం, చారిత్రక నేపథ్యాలను వివరించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, సెల్ ఫోన్ లను ఉపయోగిస్తున్న నేటి కాలంలో కూడా హామ్ రేడియోకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రకృతి విపత్తులలో సమాచార చేరవేతకు హామ్ రేడియో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విపత్తుల సమయంలోను, పుష్కరాలు వంటి పెద్ద కార్యక్రమాలలోను హామ్ రేడియో వంటి సమాచార వ్యవస్థను ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పారు.తెలుగు రాష్ట్రాలతో పాటు, ఒరిస్సా వంటి ప్రాంతాలలో విపత్కర పరిస్థితులలో హామ్ రేడియో అందించిన సేవలను స్వీయ అనుభవాలను వివరించారు. పరిమిత సమాచారాన్ని మాత్రమే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో హామ్ రేడియో పరిజ్ఞాన్ని ఎలా ఉపయోగించుకోవచ్చుననే విషయాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియజేసారు. అనంతరం వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు రమేష్ బాబును సన్మానించి జ్ఞాపికను అందజేసారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో హామ్ రేడియో ఏర్పాటు చేయడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని వీసీ సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, కన్వీనర్ జె.హనుమంతు, కోకన్వీనర్స్ డా.డి.శ్రీనివాసరావు, డా.డి.కిషోర్ పాల్గొన్నారు.

# కాకినాడ క్యాంపస్‌లో యోగా దినోత్సవం




**21.06.22 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ కాకినాడ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. కమల కుమారి ఫిజికల్ డైరెక్టర్ ఏ. సత్యనారాయణ, అనిల్ అంబిక, బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు వివిధ యోగాసనాలను సాధన చేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.కమల కుమారి మాట్లాడుతూ యోగా అనేది ఇది మన భారతీయ సంస్కృతిలో ప్రణాళికాబద్ధమైన జీవితాన్ని సాధించడానికి ఇమిడి ఉన్న ఒక అద్భుతమైన మార్గం అని అలాగే ఈ యోగా ద్వారా అనేక శారీరక మానసిక రుగ్మతలను ఎదుర్కోవడానికి కృషి చేస్తుందని అందువల్లనే ఐక్యరాజ్యసమితి కూడా దీన్ని ఆమోదించిన మనందరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అని పేర్కొన్నారు. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు.ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హారిక, గోపి, స్రవంతి విద్యార్థులు పాల్గొన్నారు.

# పుస్తక ప్రదాత



డా.సుబ్రహ్మణ్యంగారి నుండి గ్రంథాలను స్వీకరిస్తున్న డా.తలారి వాసు

రాజమండ్రిలోని ప్రముఖ సాహితీవేత్త, విశ్రాంతాచార్యులు డాక్టర్ డి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం గారు తెలుగు, సంస్కృత సాహిత్యానికి సంబంధించిన అరుదైన,విలువైన 1200 పుస్తకాల ఆయన గృహ గ్రంథాలయాన్ని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని "నన్నయ భారతి" విభాగానికి ప్రదానం చేశారు. నన్నయ గారి మహాభారతం నుండి ప్రాచీన కవుల రచనలు, పరిశోధన గ్రంథాలు, నవలలు, విమర్శనాత్మక గ్రంథాలు, సంస్కృత సాహిత్య,వ్యాకరణ గ్రంథాలు శంకర సాహిత్యం ఇలా ఎన్నో అపురూపమైన గ్రంథాలను పరిశోధక విద్యార్థులకు, తెలుగు అధ్యయనం చేసే విద్యార్థులకు సాహిత్యాభిమానులకు ఉపయోగపడతాయని ఆయన తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.



2011లో నన్నయ విశ్వవిద్యాలయంలో తెలుగు కోర్సు ప్రారంభించినప్పుడు కొన్ని గ్రంథాలను బహూకరించి విద్యార్థులకు ఉపయోగకరంగా ఒక గ్రంథాలయాన్ని రూపకల్పన చేయండని ఆయన ఇచ్చిన ప్రేరణ ఏదైతే ఉందో అది ఇవాళ విద్యాలయం కేంద్ర గ్రంథాలయంలో నన్నయ భారతి, నన్నయ అధ్యయన కేంద్రం పేరిట 15000 గ్రంథాలతో రూపకల్పన జరిగిందని విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలియజేస్తూ విలువైన పుస్తకాలను అందించిన డాక్టర్ దీక్షితుల సుబ్రహ్మణ్యం గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ గ్రంథాలను నన్నయభారతి కోఆర్డినేటర్ తలారి వాసు,ఫ్యాకల్టీ అసోసియేట్ కె. రాజరాజేశ్వరికి అందజేశారు. త్వరలోనే వీటన్నిటిని డిజిటల్ లైబ్రరీగా తీర్చిదిద్దడానికి సిస్టం, ప్రింటర్ మరియు మరిన్ని వసతులను సౌకర్యాలను కల్పిస్తామని ఆయన అన్నారు



# గ్రీన్ బెల్ట్ అభివృద్ధికై మొక్కలు నాటిన విద్యార్థులు



ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ లో గ్రీన్ బెల్ట్ అభివృద్ధి కొరకు నియమించిన స్థలంలో క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. కమలకుమారి మరియు ఆల్ ఈజ్ వెల్ ఆధ్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఈజ్ వెల్ సంస్థ సభ్యుల, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నన్నయ వీసీని కలిసిన సీనియర్ సైంటిస్ట్ రవిబాబు




ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ను సెంట్రల్ ఎలక్ట్రోకెమికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సీనియర్ సైంటిస్ట్ డా.వి.రవిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. సెంట్రల్ ఎలక్ట్రోకెమికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (CECRI) తమిళనాడులోని ఎలక్ట్రో కెమికల్ ప్రాసెస్ ఇంజనీరింగ్ విభాగ సీనియర్ సైంటిస్ట్ డా.వి.రవిబాబు సోమవారం ఆదికవి నన్నయ యూనివర్సిటీ సందర్శించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకులతో రవిబాబు మమేకమయ్యారు. సెన్సార్లు, బయో–మెడికల్ ఇన్స్ట్రుమెంటేషన్, సంకలిత తయారీ రంగంలో పరిశోధన పరస్పర చర్య మరియు సహకారాల యొక్క సాధ్యమైన అన్వేషణ వంటి అంశాలను చర్చించారు. అనంతరం వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో నడిపిస్తున్న విధానాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ విద్యార్థులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని నైపుణ్యాలను, అలవరిచేందుకు సహకరించాలన్నారు. త్రీడీ ఇమేజ్ ప్రాసెసింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానాలను విద్యార్థులకు అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. రవిబాబును సన్మానించిన జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్, ప్రిన్సిపాల్ డా.వి. పెర్సిస్ మరియు ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు..

# నన్నయలో మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం




సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ రమాదేవి



**26.06.22 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం లో అంతర్జాతీయ మాదకద్రవ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఆదివారం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా తూర్పు గోదావరి జిల్లా స్పెషల్ ఎన్ఫోర్సుమేంట్ బ్యూరో అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎ. రమాదేవి హాజరై మాదక ద్రవ్యాల వినియోగం మరియు సమాజంపై వాటి చెడు ప్రభావాల గురించి ప్రసంగించారు. మాదక ద్రవ్యాలు ఉపయోగం వల్ల కుటుంబాలు ఏ విధంగా చిన్నాభిన్నం అవుతున్నాయి, సమాజంలో ఎటువంటి సమస్యలు తలెత్తుతాయి అనే అంశాలపై అందరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. యూనివర్సిటీలో మాదకద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చక్కని అవకాశం కల్పించిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావుకు కృతజ్ఞతలు తెలిపారు. తరువాత రమాదేవిని విశ్వవిద్యాలయ అధికారులు సన్మానించిన జ్ఞాపికను అందజేశారు. ఈ సదస్సులో డా. రఘురామ్, న్యూరో ఫిజిషియన్, రాజమహేంద్రవరం, ఎమ్. రాంబాబు, అసిస్టెంట్ ఎన్ఫోర్సుమేంట్ సూపరింటెండెంట్, రాజమహేంద్రవరం, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, డీన్ డా.ఎన్. ఉదయభాస్కర్ మరియు విశ్వవిద్యాలయ విద్యార్థులు, స్పెషల్ ఎన్ఫోర్సుమేంట్ బ్యూరో అధికారులు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



